ప్రజాశక్తి
మంగళవారం 21 మార్చి 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ఆకలి పాదయాత్ర

ఫిరంగిపురం నుండి గుంటూరుకు కాలినడకన వచ్చిన పంచాయతీ కార్మికులు

జీతాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి - యాత్రకు దారి పొడవునా స్వాగతంతో సంఘీభావం



గుంటూరులో స్వాగతం పలుకుతున్న వివిధ రంగాల కార్మికులు

ప్రజాశక్తి-గుంటూరు

పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, తదితర సమస్యలపై ఆకలి యాత్ర చేపట్టారు. ఫిరంగిపురం మండలంలోని పంచాయతీ కార్మికులు నెలల తరబడి పెండింగ్ జీతాల కోసం అడిగి, అడిగి విసిగి సోమవారం మండల కేంద్రం నుండి గుంటూరుకు సుమారు 20 కిలోమీటర్లు పాదయాత్రగా వచ్చి స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. యాత్రను ఫిరంగిపురంలో ఉదయం ఆరు గంటలకు యాత్రను హృదయరాజు మాష్టారు జెండా ఊపి ప్రారంభించగా కార్మికులకు దారి పొడవునా పలుచోట్ల వివిధ సంఘాలు స్వాగతం పలికి మద్దతుగా నిలిచాయి. మేడికొండూరు మండలం పేరేచర్ల జంక్షన్లో స్వాగతం లభించింది. గుంటూరు చేరుకున్న పాద యాత్రకు చుట్టుగుంటలో గుంటూరు నగరపాలక సంస్థ మున్సిపల్ కార్మికులు, ఆటో, భవన నిర్మాణ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. కలెక్టరేట్ ఎదుట జరిగిన నిరసనలో రాజధాని పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి, స్పందనలో అర్జీ అందచేశారు.

ఈ సందర్భంగా ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ మాట్లాడుతూ ఫిరంగిపురం మండలంలో ఉన్న 150 మంది కార్మికుల్లో 100 మంది రూ.0 వేలలోపు జీతమే తీసుకుంటున్నారని, వీరికి 3 నుండి 8 నెలల పాటు జీతాలు బకాయి ఉందని చెప్పారు. నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉంటే కార్మికుల కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నించారు. గ్రీన్ అంబాసిడర్లకు ఇప్పటివరకు జీతాలు ఇచ్చిన కేంద్రం చేతులెత్తేసిందని,



ఫిరంగిపురంలో పాదయాత్రను ప్రారంభిస్తున్న హృదయరాజు మాస్టారు

పంచాయతీలే వీరికి జీతాలు చెల్లించాలంటే గ్రామ పంచాయతీలు వీరి జీతాలు భరించే పరిస్థితి లేదని అన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వమే రూ.10 వేలకు తక్కువ లేకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎంతో ముఖ్యమైన సేవలందిస్తున్న పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా సమస్యలు ▶ 2లో



సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో నందికొట్కూరు అంగన్వాడీలను నిర్బంధించి బయటకు రాకుండా గేట్లు వేసిన పోలీసులు

అడుగడుగునా నిర్బంధం

- అంగన్వాడీలను అన్నిదారుల్లో అడ్డుకున్న పోలీసులు
- అక్రమ అరెస్టులపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు

వార్తలు లోపలి పేజీల్లో



కాజ టోల్‌గేట్ వద్ద అరెస్టు అయిన వివిధ ప్రాంతాల అంగన్వాడీలను మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పరామర్శిస్తున్న నాయకులు





ఆస్పత్రిలో క్షతగాత్రులు

స్కూల్ బస్సు ఢీకొని వలస కూలీలకు గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో వలస కూలీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనకగా వచ్చిన స్కూల్ బస్సు ఢీకొనడంతో ఐదుగురు కూలీలకు గాయాలయ్యాయి. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన దళిత కూలీలు మిర్చి కోతలకు దాచేపల్లి సమీపంలోని గోగులపాడుకు నెల రోజుల క్రితం వచ్చారు. వర్షాలు పడుతుండటం పనులు లేకపోవడంతో ఇంటికి పోయి వస్తామని బొలెరో వాహనం మాట్లాడుకుని అందరూ నంద్యాల జిల్లాకు వెళుతుండగా మార్గమధ్యంలో ఈ సంఘటన జరిగింది. మాచర్ల రైల్వే గేట్ సమీపంలో రైలు గేటు పడటంతో అక్కడ వలస కూలీలతో వెళుతున్న వాహనం నిలిచిపోయింది. కూలీలు బొలెరో వాహనంలో నుండి కాళ్లు బయటకు పెట్టి కూర్చుని ఉన్నారు. వెనుకగా వచ్చిన స్కూల్ బస్సు ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొనడంతో వెనక కూర్చున్న కూలీలకు కాళ్లకు ▶ 2లో

గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించాలి

మంత్రి అంబటి రాంబాబుకు రైతు సంఘాల ఐక్యవేదిక వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు ఛానల్‌కు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని రైతు సంఘాల ఐక్యవేదిక జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును సోమవారం కోరింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో కలిసి విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వేదిక నాయకులు వినతిపత్రం అందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, బాపట్ల జిల్లాలోని పర్చూరు మండలాల్లోని ప్రజలు సాగు, తాగునీటి అవసరాల కోసం 85 ఏళ్ల నుంచి పోరాడుతున్నారని వివరించారు. ఈ ప్రాంతం నిత్యం కరువు, వరదలకు గురవుతూ రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తుందని తెలిపారు. పూర్తిగా వార్షాభావంపై ఆధారపడిందని పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో కలిసి ఈ సమస్యలపై మెమోరాండం ఇచ్చామని గుర్తుచేశారు. అనేక పోరాటాలు కూడా నిర్వహించామని వివరించారు. సిఎం అయిన తరువాత కూడా అనేక సార్లు మెమోరండం ఇచ్చామని, సిఎం స్పందించి హామీ ఇచ్చారని తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నోటిఫికేషన్ ఇచ్చారని, ఆర్‌డివో స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారని వివరించారు. బడ్జెట్‌లో గుంటూరు ఛానల్‌కు నిధులు ▶ 2లో



మంత్రి అంబటి రాంబాబుకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు




సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

అందరూ మాస్కులు పెట్టుకోండి

అభివృద్ధి పనులపై అధికారులతో పల్నాడు కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - నరసరావుపేట


అభివృద్ధి, సంక్షేమ పథకాలను సకాలంలో పూర్తి చేయాని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి సమీక్షించారు. గ్రామోదయం కార్యక్రమం ద్వారా పల్లె నిద్ర చేసిన ప్రత్యేకాధికారులు ఏ సమస్యలు గుర్తించారు? ఎలా పరిష్కరిస్తున్నారు? అనే అంశాలపై వివరాలు అడిగారు. అభివృద్ధి పనుల్లో వెనుకబడిన 10 మండలాల అధికారులతో అనుసరించాల్సిన అంశాలపై వివరించారు. బాలికలు, యువతులు, గర్భిణుల్లో రక్త హీనత తగ్గించడానికి పౌష్టికాహారం, ▶ 2లో



ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్,ఐట్రిపుల్ఈ (ఐ ఈ ఈ ఈ) సంయుక్త నిర్వహణలో మూడవ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సిగ్నల్ ప్రాసెసింగ్ (ఎఐఎస్ పి' 23) మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు రాజధాని అమరావతి లోని విఐటీ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.ఈ సదస్సు మార్చి 18,19, 20 తేదీల్లో విశ్వవిద్యాలయంలో జరిగింది. వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతికత,సిగ్నల్ ప్రాసెసింగ్,ఎలక్ట్రానిక్స్ విభాగాల పాత్రలపై ఈ సదస్సులో మూడు రోజుల పాటు చర్చించారు. మూడు రోజుల సదస్సు సోమవారంతో ముగి సింది. ఆధునిక సమకాలీన ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సిగ్నల్ ప్రాసెసింగ్ వినియోగం ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్ రంగాలలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా మొత్తంగా,200 మంది ఔత్సాహిక పరిశోధకులు, రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు హాజరైన ముఖ్య అతిథి, ప్రతినిధులకు ఎ ఐ ఎస్ పి 23 జనరల్ చైర్ డాక్టర్ బప్పదిత్య రాయ్ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఎ ఐ ఎస్ పి'23 జనరల్ చైర్ డాక్టర్ దీపక్ కుమార్ పాండా మూడురోజుల పాటు సదస్సులో చర్చించే అంశాలను,సదస్సు యొక్క లక్ష్యాన్ని అందరికి తెలియజశారు.



సంఘ పెద్దలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న టిడిపి నాయకులు

చర్చికి నారా లోకేష్ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని పెద్దపాలెం గ్రామంలో ఉన్న ఆర్ సి ఎం చర్చి అదనపు షెడ్డు నిర్మాణానికి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ లక్ష 50 వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ నాయకుల ద్వారా సోమవారం సంఘ పెద్దలకు అందజేశారు .ఈ సందర్భంగా టిడిపి గుంటూరు జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రలో ఉన్నప్పటికీ నెలరోజుల క్రితం సంఘ పెద్దలు చేసిన అభ్యర్థన మేరకు ఈ వితరణను అందించారన్నారు. మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత తాళ్ల అశోక్ నంబూరు యాకోబ్ కంచర్ల మోహన్ పాల్గొన్నారు.

జాతీయ మూట్ కోర్ట్‌లో కెఎల్ యు విద్యార్థులకు అవార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలోని న్యాయకళాశాలలో బిబిఎ చదవుతున్న విద్యార్థులు ఈ నెల 17 నుండి 19వరకు ముంబయిలోని కాలేజ ఆఫ్ లా కలంబోలి లో జరిగిన జాతీయ మూట్ కోర్ట్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చినందుకు గాను ఉత్తమ మూట్ మెమోరియల్ అవార్డుతో పాటు ఐదు వేల నగదు బహుమతిని కూడా సొంతం చేసుకున్నారని కెఎల్ యు న్యాయ విభాగ అధిపతి జి.విజయసుద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో దేశంలోని అనేక న్యాయకళా శాలల నుండి ఎంతో మంది న్యాయ విద్యార్థులు జాతీయ మూర్ట్ కోర్టులో పోటీ పడగా కెఎల్ యు న్యాయ కళాశాలలో బిబిఎ చదువుతున్న ఎస్. గణేష్ నందా, షేక్ అక్బర్, వై.రూపాంజనాశ్రీ లు ఉత్తమ మూట్ కోర్ట్ మెమోరియల్ అవార్డును రూ. 5000 నగదు బహు మతిని పొందారని తెలిపారు.ఈ అవార్డులు సాదించిన విద్యార్థులను అభినందిందినట్లు పేర్కొన్నారు.

మోటార్ వాహనాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్



మోటార్ వాహనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ మొత్తంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆటో డ్రైవర్స్ యూనియన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో ఆటోలు నడపలేని స్థితిలో డ్రైవర్లు ఉన్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ ప్రీమియం, 15 సంవత్సరాల దాటిన వాహనాలు తీసివేయాలని ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమన్నారు. మోటారు వెహికల్ సవరణ చట్టం 2019 ని కేంద్రంలో ప్రభుత్వం ఆమోదించాక, రాష్ట్రంలో జీవో నెంబర్ 21 ద్వారా అన్ని రకాల చలానాలు, జరిమానాలు పెంచి, డ్రైవర్ల పై పెనుబారాలు వేశారని ఆయన విమర్శించారు.

రమణారంగం మొత్తం సంక్షోభంలో కొచ్చి ప్రభుత్వానికి ఆదాయం పెరగడం తప్ప ఆటో డ్రైవర్లకు ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. అంతే కాకుండా గ్రీన్ టాక్స్ విపరీతంగా పెంచడం, ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, టోల్ గేట్లు 15 శాతం పెంచడం వలన, పట్టణాలలో ఆటోలు గుదిబండగా మారాయని ఆయన అన్నారు. సం క్షోభంలో ఉన్న రవాణా రంగంపై నూతనంగా 30శాతం రోడ్ టాక్స్ పెంచడం రవాణా రంగాన్ని మరింత దెబ్బతీయటమే అవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా రవాణా రంగంలో సంక్షోభం ఏర్పడి ఆటో ఓనర్లు,ఆటో డ్రైవర్లు, జీపు, టాటా మ్యాజిక్ తదితర వాహనాల డ్రైవర్ల సమస్యల పైన, కార్మికుల సమస్యల పైన ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ కేంద్రంలో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శివాజీ కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అమ్మిశెట్టి రంగారావు, ఆటో డ్రైవర్లు కొమ్మిరి శెట్టి సుబ్బారావు, బొడ్డు శంకర్, గోపాలం శంకర్రావు, నల్లపు గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులు బావుంటేనే సామాజిక ఆరోగ్యం

ప్రజాశక్తి-ఎఎన్‌యూ

ఆర్థిక స్థితిగతులు బావుంటేనే సామాజిక ఆరోగ్యం బావుంటుందనీ, మనిషి భౌతిక-మానసిక ఆరోగ్యం పై ఆర్థిక పరిస్థితుల ప్రభావం అధికం గా ఉంటున్నదనీ వర్సిటీ వీసీ పి రాజశేఖర్ తెలిపారు. విశ్వ విద్యాలయం లోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ అండ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ అనే అంశం పై జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. లో ప్రపంచదేశాలలో పలుచోట్ల నాగరికతకు సామాజిక ఆర్థిక స్థితిగతులు ఎలా దోహదపడుతున్నాయో వివరించారు. సదస్సులో కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలేజ్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన ఆచార్య హెచ్ కళ్యాణ రావు మాట్లాడుతూ కమ్యూనిటీ మెడిసిన్ అనేది వైద్యం యొక్క శాఖ అనీ ఇది మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసే ఆరోగ్య సంరక్షణ లో కీలక పాత్ర వహిస్తున్నదని తెలిపారు. సమాజ ఆరోగ్యాన్ని రక్షించడం, మెరుగుపరచడంపై దష్టి సారించే ప్రజారోగ్యం చాలా ముఖ్యమైనది కావడానికి ఈ విభాగమే కారణమని ఇది ఒక దేశం యొక్క శ్రేయస్సు, ఆర్థిక శ్రేయస్సుకు సంక్లిష్టంగా సంబంధించినదని పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య ప్రమాణాలు మెరుగు పడాల్సిన ఆవశ్యకత ను వివరించారు. గౌరవ అతిథులుగా ఢిల్లీ లోని సోషల్ వర్క్విభాగానికి చెందిన ఆచార్య ఎమ్.గజేంద్ర గడ్ , మచిలీపట్నం కు చెందిన ఆర్థిక వేత్త రచయిత డా. ఐ సత్య సుందరం పాల్గొన్నారు. ఆచార్య త్రిమూర్తి రావు అధ్యక్షత న జరిగిన ఈ సదస్సు జరిగింది.

ఆకలి పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారం కాలేదని, గత్యంతరం లేక కార్మికులు పోరాటానికి దిగారని అన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాల్లో ఎటువంటి మార్పూ లేదన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు రూ.3 వేల నుండి రూ.6 వేలు ఇస్తున్నారని వీటితో కుటుంబాలు ఎలా గడవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే టెండర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, రాజధాని పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి, ఫిరంగిపురం సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌ఎం వలి, మేడికొండూరు మండల సిఐటియు అధ్యక్షులు షేక్.బాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆది నికల్సన్, వివోఎ జిల్లా అధ్యక్షులు దేబోరా, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఫిరంగిపురం మండల అధ్యక్షులు సిహెచ్.రామారావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నరసింహారావు, బి.రామకృష్ణ, ఎమ్‌డి సాదిక్, హానోక్, శ్రావణ్‌కుమార్, ఇబ్రహీం, కె.వెంకయ్య, ఎన్.ఏసుదాసు, పి.మాణిక్యరావు, మోషే, మస్తానయ్య, శ్రీనివాసరావు, కాంతమ్మ, మార్తమ్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ప్రతి నెల జీతాలు ఇవ్వాలని, టెండర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, యూనిఫారం, సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.



గుంటూరులో ధర్నా చేస్తున్న కార్మికులు

నేటి నుంచి పోషణ్ పక్వాడా

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులతో పాటు గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యకరమైన పలు అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు నేటి నుండి వచ్చేనెల మూడో తారీకు వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాలు జరుగుతాయని ప్రాజెక్ట్ అధికారిణి ఎస్ .వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించడం హర్షణీయమని వారి ఆరోగ్య పరిరక్షణకు సిబ్బంది కషి చేయాలని సూచించారు. రోజుకొక అంశంలో భాగంగా పోషకాహారం తీసుకునే విధానం, చిరుధాన్యాల ప్రాధాన్యత వాటి ఉపయోగం, చిన్నారుల పెరుగుదల, ఆరోగ్య పరిరక్షణ, అంగన్వాడీ కేంద్రాల బలోపేతం గహ దర్శనాలు తో పాటు వారికి ఎస్సే రైటింగ్ ,డిబేట్ తదితర పోటీలు నిర్వహించి ప్రతి అంగన్వాడి కేంద్ర పరిధిలోని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తామని సిడిపిఒ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, సూపర్వైజర్లు శేషమ్మ, పద్మావతి, ఎపియం గోపి, ఎఒ డేగల. వెంకట్రామయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ క్యాంప్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

గ్రామ సిరి ఎన్జీవో బాపట్ల వారి ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలోని గాజుల పాలెం హాట్స్పాట్ నందు కమ్యూనిటీ హెల్త్ క్యాంపు సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపు నందు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తేజ నోటి శుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోటి శుభ్రత లేని కారణంగా అనేక రకమైన చిగుళ్ల ఇన్ఫెక్షన్ ,నోటి క్యాన్సర్ లు వస్తాయని ఆమె తెలిపారు. నోటిని ప్రతి రోజు రెండు పూటలా శుభ్రపరుచుకోవాలని ఆమె సూచించారు. నోటి శుభ్రత పాటించడం ద్వారా అనేక జబ్బులకు చెక్ పెట్టవచ్చు అన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడికి గాయాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

పెనుమాకలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న జగన్నాథం వెంకటేశ్వరరావు సోమవారం నాడు బైక్ ప్రమాదంలో గాయాల పాలయ్యాడు. వెంటనే తోటి పారిశుధ్య కార్మికులు, సూపర్వైజర్ వెంకటేశ్వరరావు ను ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేశారు ఇంటి వద్ద వెంకటేశ్వరరావును రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కన్వీనర్ ఎస్-ఎస్ చంగయ, రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి రాచూరి వేణు పరామర్శించారు

గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించకపోవడతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఐక్యవేదిక నాయకులు కాకుమాను నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అందరూ మాస్కులు పెట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మందుల పంపిణి చేయాలన్నారు. హెచ్ 3, ఎన్ 2 ఇన్ ఫ్లూ ఎంజా వైరస్ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించాలని చెప్పారు. ప్రభుత్వం ప్రారంభించే రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ఉగాధి వేడుకలకు అధికారులంతా కుటుంబంతో కలిసి రావాలని ఆహ్వానించారు.

స్కూల్ బస్సు ఢీకొని వలస కూలీలకు గాయాలు

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బలు తగిలాయి. వీరిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వలస కూలీల మేస్త్రి వనమాల లింగస్వామి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు ఈ ప్రాంతానికి రాలేదని దోర్నాల సమీపంలోని పొలాల్లో పనులకే వెళుతుంటామని ఈసారి ఇటువైపు వచ్చామని, మాకు అంత అనుకూలంగా లేదని తెలిపారు. మాతోపాటు పనికొచ్చిన వ్యక్తి మూడు రోజుల క్రితం పిడుగుపాటుకు మతి చెందాడని, నాలుగు రోజుల నుంచి పనులు కూడా లేకపోవడంతో ఇంటికి పోయి వద్దాంలే అని తిరుగు ప్రయాణమయ్యామని తెలిపారు. తిరుగు ప్రయాణంలో మా వారికి గాయాలు కావడం చాలా ఆందోళన కలిగించిందన్నారు. సుమారు 50 మందిని మిర్చి కోతలకు వలస వచ్చామన్నారు. పెద్ద దెబ్బలు కాకపోవడంతో కొంత వూరటగ ఉందన్నారు.

మహారాజ శ్రీ నరసరావుపేట అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..
I P. 42/2018 IA 182/2020 IA 183/2020.

లింగాల శ్రీనివాసరావు.. ..పిటిషనర్.
మరియు.
1) చిరంనేని బంగారు & వగైరాలు.
To,
R6) కగ్గా వసంతరావు s/o నారయ్య, D.No. 3-78, సాకిన్. రైతు నాగ, నడిగడ్డ శివారు గ్రామం, వినుకొండ మండలం.

పై నెంబర్ I.P దావాన్ను రెస్టోవారు చేయించమని మరియు రెస్టోవారు పిటిషన్ దాఖలు చేయటంలో జరిగిన ఆలస్యమునకు క్షమించమని కోరుచూ దాఖలు చేసిన పై నెంబర్లు పిటీషన్లు పైన మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపర్ నోటీస్ ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 31-03-2023 న ఉదయం 10:30 గం.ని లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

బి.రమేష్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
వినుకొండ, పల్నాడు జిల్లా.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

అక్కిరాజు ప్రభాకరరావు S/o కృష్ణమూర్తి అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నరసరావుపేట మండలం లింగంగుంట్లలో కామిరెడ్డి నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి S/o రామకోటిరెడ్డి అను ఇరువురి సోదరుల ద్వారా 2003వ సంవత్సరంలో విక్రయం పొందిన 10.5 సెంట్ల స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ (No. 5785/2003, 5787/2003) ఈ నెల 9 న Himachal Pradesh, H.NO 415/1 Mohalla Dhabon, Nahan,Sirmaur నుండి జిరాక్స్ నిమిత్తం ద్విచక్ర వాహనంపై తీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్ లేదా ఫోన్ నెం.లో సంప్రదించగలరు. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ Katcha Nahan పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను.ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్టపరంగా నేను తీసుకునే చర్యలకు బాద్యులగుదురు.

ఇట్లు...
అక్కిరాజు ప్రభాకరరావు S/o కృష్ణమూర్తి,
డోర్ నెం.11-16-25, రామిరెడ్డిపేట,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
(ప్రస్తుత నివాసం హిమాచల్ ప్రదేశ్)
Cell.No:- 9418492636.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 154/2022 ఇన్
ఓ.యస్.నెం. 507/2021

బిట్వీన్
జాస్తి లింగయ్య ... డి.హెచ్.ఆర్.
వర్సెస్
దేవరకొండ యాకోబు ... జెడిఆర్

ఈ దిగువ తెలియపరచిన జెడిఆర్ తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టువారు ది. 27-4-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో బహిరంగ వేలం వేయుదురు. వలయువారు పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు

గుంటూరు డి॥ తెనాలి వెస్ట్ సబ్ రిజిస్ట్రార్, చుండూరు మండలం, యడ్లపల్లి గ్రామపంచాయతీ, యడ్లపల్లి గ్రామము డి.నెం. 481-సి1లో 208 3/4 చదరపు గజముల స్థలము అందులోని 500 చ॥అ॥లలో వున్న గ్రౌండ్‌ఫ్లోర్ డాబా యిల్లు డోర్ నెం. 9-15 కు హద్దులు
తూర్పు : మన్నె రామమోహనరావు గారి గోడ 45-09 అడుగులు
దక్షిణం : జాయింటు నడవ 42-00 అడుగులు
పడమర : మన్నె రామమోహనరావు గారి స్థలం 45-09 అడుగులు
ఉత్తరం : జాష్టి వారి నడవ 42-00 అడుగులు
యీ హద్దుల మధ్య 208 3/4 చ॥ గ॥ల స్థలము అందులోని 500 చ॥అ॥లలో వున్న గ్రౌండ్‌ఫ్లోర్ డాబా యిల్లు డోర్ నెం. 9-15
ఇ.సి. దాఖలా 66 వ అన్యాక్రాంతము ఈ నెంబరు జెడిఆర్ ఇ.పి. షెడ్యూలు ఆస్థిని ది. 29-10-2001వ తేదీన మన్నె రమేష్‌బాబు, మన్నె సుశీల గార్ల వద్ద కొనుగోలు చేసినదై ఉన్నది.
ఇ.సి. దాఖలా ఇతర అన్యాక్రాంతములు ఇ.పి. షెడ్యూలు ఆస్థికి సంబంధించినవి కావు, ఇ.పి. షెడ్యూలు ఆస్థికి ఎట్టి సంబంధం లేదు. ఇ.పి. షెడ్యూలు ఆస్థిపై మరెట్టి అన్యాక్రాంతములు లేవు.
ఇ.పి. షెడ్యూలు ఆస్థి ఈ నెంబరు జెడిఆర్ తాలూకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు గల ఆస్థి అయివున్నది.
డిహెచ్ఆర్ విలువ : రూ.4,00,000/-
అమీనా విలువ : రూ.10,00,000/-
వేలం వాయిదా తేది: 27-04-2023
ఫరదర్ హియరింగ్ తేది: 04-05-2023

పి.తరుణ్‌కుమార్,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఖమ్మం కోర్టు నందు
O.S.No.91/2018

బిట్వీన్:
మన్నె శ్రీనివాసరావు ...వాది
మరియు
వడ్లమూడి శ్రీలక్ష్మీ ...ప్రతివాది

<u>నోటీసు</u>

టు,
ప్రతివాది:- వడ్లమూడి శ్రీలక్ష్మీ W/o.పి.వి.సుబ్బారావు, వయస్సు 38 సం॥లు, వృత్తి:ప్రభుత్వ టీచర్, R/o.అబ్బునూరి గ్రామం, సత్తెనపల్లి (మం), గుంటూరు జిల్లా. O/o.మండల పరిషత్ ఎలిమెంటరి స్కూల్, ఆంధ్రప్రదేశ్-522403.

పైన తెలిపిన వాది, రికవరీ ఆఫ్ మనీ కోసం ప్రతివాది అయిన వడ్లమూడి శ్రీలక్ష్మీపైన పైన తెలిపిన న్యాయస్థానం నందు దావా వేసి వున్నారు. అట్టి వాయిదా ది.11-04-2023 రోజున మీ హాజరు కొరకు ఉన్నది. కావున మీరు తేది.11-04-2023 ఉదయం 10-30ని॥లకు పైన తెలిపిన కోర్టునందు మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై అభ్యంతరములు ఉన్నట్లయితే పై తేది నందు తెలియవచ్చును. లేని యెడల మీ పరోక్షములో కోర్టువారు తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వులతో//

కె.హనుమంతరావు
పి.వి.యస్‌యల్.యన్.సుబ్రమణ్యం
ఆర్.యన్.స్వామి,అడ్వకేట్స్,
ఖమ్మం:9441202160

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 228/2022

కెనరాబ్యాంకు (పూర్వం సిండికేట్ బ్యాంక్), పొన్నూరు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా. ..... వాది
ఎదిరి
1. బోనాసి సురేష్ పీటర్,
2. దక్కుమళ్ళ సురేష్‌బాబు ... ప్రతివాదులు
టు
2వ ప్రతివాది :
దక్కుమళ్ళ సురేష్‌బాబు తండ్రి : సుబ్బారావు, రైల్వే ఉద్యోగి, మెకానికల్ డిపార్ట్‌మెంట్, వల్లభరావుపాలెం గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకు గాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 2వ ప్రతివాది గ్రామంలో వుండి కూడా నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 2వ ప్రతివాదులపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ / పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.27-03-2023కి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదాతేది : 27-3-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

పొన్నూరు
తేది: 20-3-2023

దేవరపల్లి కోటేశ్వరరావు, బి.ఎ., .ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్,
పొన్నూరు. సెల్ : 9347073492.

మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఈ.పి. నెం. 20/2021 ఇన్
ఓ.యస్.నెం. 412/2018

బిట్వీన్ :
Peddi Venkata Piroji Babu (died)
Peddi Surya Kumari and other.. డి.హెచ్.ఆర్స్
ఎదిరి
Talasila Srinivasa Rao ... జె.డి.ఆర్.
To,
Talasila Srinivasa Rao, S/o Ramaiah, D.No. 2-26-14, Padalavari Street, Nandulapet, Tenali.

పై నెంబరు EPలో DHR చనిపోయినందున వారి వారసులు సదరు ఇ.పి. పిటీషన్‌లో చేరినందున మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 18-4-2023వ తేదకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది: 18-4-2023

ఎ.విజయకుమారి,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేటు, తెనాలి.
సెల్ : 8501976789

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>OS NO: 131/2014</u>

అట్లా అరుణ .... వాది
వర్సెస్
గడ్డం సామ్రాజ్యం వగైరాలు .... ప్రతివాదులు
<u>To</u>
D6) బైరెడ్డి నాగమ్మ, భర్త వెంకటేశ్వరరెడ్డి, రెడ్డిపాలెం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా.

<u>దావా నోటీస్</u>

వాది మీపై మరి కొంతమంది పై బాగ పంపిణీ దావా దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 31-3-2023 కి వాయిదా వేయబడినది.దావా పై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో అట్టివి పై తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు. లేనిచో దావా మీ పరోక్షము నందు తీర్మానము కాగలదు.

అద్దంకి
తేది:21-3-23 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
వాది తరపు న్యాయవాది
అద్దంకి

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఐ.పి. నెం. 29/2022

బిట్వీన్ :
దార్లకోటి రవీంద్రబాబు ... పిటీషనర్
వర్సెస్
1. కొండా కోటిరెడ్డి
2. ఇలాసాగరం శ్రీనివాసరావు
3. గోలి కృష్ణ
4. బెల్లంకొండ లక్ష్మమ్మ ... రెస్పాండెంట్స్

పై నెంబరు ఐ.పి. పిటీషనులో శ్రీ కోర్టువారు రెస్పాండెంట్స్‌లకు నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదా 27-03-2023 తేదీ అయి వున్నది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక లాయరుగారి ద్వారా గానీ కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసి ఉన్నది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఆర్.సి.ఎస్.నాయక్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
మాచర్ల

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.
గౌరవనీయులైన శ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, నరసరావుపేట.
IP.NO 43/2022.

Between:-
బెల్లంకొండ శ్రీనివాసరావు @ సోడాల శ్రీను ....పిటీషినర్.
V/S
కటకం విజయ్ కుమార్ మరియు ఇతరులు. ..... రెస్పాండెంట్స్.

R1) కటకం విజయ్ కుమార్ (48సం" హిందువు) S/o గోపాలరావు, Res of Plot No 401, KV SubbaRao Apartments, రవీంద్ర నగర్, 1st lane, పట్టాభిపురం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా. A.P
R2) పొందూరి నరేంద్ర (39 సం" హిందువు, వ్యాపారం) S/o బ్రహ్మానందం, D.No 25-208, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా. A.P
R3) జిలారి రమాదేవి (56సం" హిందువు) w/o లక్ష్మీనారాయణ, Res D.No 2-8-1/3 భరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. A.P
R4) ధూపం శివ నాగేశ్వరరావు (39 సం" హిందువు, వ్యాపారం) S/o పెద్దిశెట్టి, Res D.No 1-2-9/5 భరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. A.P
R5) పుట్టా నీలవేణి (53 సం"హిందువు) w/o ప్రకాశరావు , Res D.No 3-11-11/2 పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. A.P
R6) పలిశెట్టి సాయిరాం (30సం" హిందువు, వ్యాపారం) S/o శ్రీనివాసరావు, Res D.No 1-156/B, రామాలయం వీధి, సాయిబాబా ఆలయం ప్రక్కన, రామవరప్పాడు, కృష్ణాజిల్లా. A.P


సదరు పై నెంబర్ దావాలో పిటిషనర్ తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్స్ పై IP దాఖలు చేసుకొని ఉన్నారు. సదరు I.P లో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ I.P దావాలో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకనూ ఇతరులు ఎవరైన ఉన్న యెడల శ్రీ కోర్టు వారి యెదుట ది. 24-03-2023 న ఉదయం 10:30 గం.ని లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా ది. 24-03-2023.

ఇట్లు.
మోతుకూరి రాజా,
పిటిషనర్ తరపు న్యాయవాది,
శారదా నగర్, హోసన్న మందిర్ ప్రక్కన,
నరసరావుపేట, పల్నాడు జిల్లా, A.P.
Cell.No:- 9441503634.

కొలనుకొండలో కుక్కల బెడద

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గ్రామంలో కుక్కల బెడదతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. ఏ రోడ్డు వైపున చూసిన పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్డుమీదికి రావాలంటేనే మహిళలు, చిన్నపిల్లలు భయంతో వణికి పోతున్నారు. సోమవారం గ్రామానికి చెందిన సామల మోహన్ రావుకి చెందిన లేగ దూడ చెవులు, తోకను భయంకరంగా కుక్కలు కొరికితిన్నాయి. సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



లేగ దూడ చెవులు, తోక కొరికిన కుక్కలు

గ్రామ పంచాయతీ కార్యాలయము- హోఫ్‌పేట

తెనాలి మండలం, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 10/2023 **తేది:- 20-03-2023**

గుంటూరుజిల్లా, తెనాలి మండలం, హోఫ్‌పేట గ్రామపంచాయతీ ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 27-03-2023న ఉదయం 11.00 గం.లకు స్వీకరించబడి మధ్యాహ్నం 2.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. మరియు టెండర్లు సిబ్బంది సేవలు వినియోగించుటకు 01-04-2023 నుండి 31-03-2024 వరకు పని చేయుటకు ఆసక్తి గలవారు ఈ దిగువ తెలియ పరిచిన షెడ్యూలు దాఖలా ధరావత్తు చెల్లించి హాజరు కావలసియున్నది. ధరావత్తు రశీదుజతపరచని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, మార్పు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. ఇతర విషయములను ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	పోస్ట్	ధరావత్తు
1	2023-2024 సం., నకు PH సామాన్లు సప్లయి చేయుట		200-00
2	2023-2024 సం., నకు PWS సామాన్లు సప్లయి చేయుట		200-00
3	2023-2024 సం., నకు పంపు సామాన్లు సప్లయి చేయుట		200-00
4	1-4-2023 నుండి 1 సం॥ కాలము టెండరు స్వీపర్లుగా పనిచేయుట	3	100-00
5	1-4-2023 నుండి 1 సం॥ కాలము టెండరు PWS ఆపరేటర్‌గా పనిచేయుట	2	100-00
6	1-4-2023 నుండి 1 సం॥ కాలము టెండరు SWPC షెడ్డు ఆపరేటర్‌గా పనిచేయుట	1	100-00

సం//- పి.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి, హోఫ్‌పేట గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయము- సోమసుందరపాలెం

తెనాలి మండలం, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. 12/2023 **తేది:- 20-03-2023**

గుంటూరుజిల్లా, తెనాలి మండలం, సోమసుందరపాలెం గ్రామపంచాయతీ ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 25-03-2023న మధ్యాహ్నం 2.00 గం.లకు స్వీకరించబడి మధ్యాహ్నం 3.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. మరియు టెండర్లు సిబ్బంది సేవలు వినియోగించుటకు 01-04-2023 నుండి 31-03-2024 వరకు పని చేయుటకు ఆసక్తి గలవారు ఈ దిగువ తెలియ పరిచిన షెడ్యూలు దాఖలా ధరావత్తు చెల్లించి హాజరు కావలసియున్నది. ధరావత్తు రశీదుజతపరచని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, మార్పు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. ఇతర విషయములను ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	100-00
2	2023-2024 సం., నకు చేతి పంపు సామాన్లు సరఫరా చేయుటకు	200-00
3	2023-2024 సం., నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	200-00
4	2023-2024 సం., నకు పంచాయతీకి ముగ్గురు (3) స్వీపర్లు ఏర్పాటు చేయుట	100-00
5	2023-2024 సం., నకు పంచాయతీ SWPC షెడ్డు వ్యాన్‌డ్రైవర్‌ని ఏర్పాటు చేయుట	100-00

సం//- పి.శ్రీనివాసరావు
పంచాయతీ కార్యదర్శి,
సోమసుందరపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయము, తుళ్ళూరు

టెండరు ప్రకటన **తేది: 20-3-2023**

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, తుళ్ళూరు గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు మరియు సేవలు వినియోగించుట కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 28-03-2023వ తేదీ మధ్యాహ్నం గం॥ 3-00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-30 ని॥ లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు, మార్పులు చేయుటకు లేదా రద్దుపరచుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించగలరు.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు	రూ.200-00
02.	2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
05.	2023-24 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్ధతిపై పని చేయుటకు పోస్టులు -12 1.స్వీపర్ పోస్టులు -6 2.ఎలక్ట్రీషియన్ పోస్ట్ -1 3. టర్న్ కాక్ పోస్ట్ -1 4. ట్యాంకు వాచర్-1 5. మోటారు ఆపరేటర్-2 6. ట్రాక్టర్ డ్రైవర్-1	ఒక్కొక్క పోస్టు కి రూ.50-00

(సం॥) టి.వెంకటేశ్వరరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,తుళ్ళూరు.



పిడుగురాళ్లలో అంధకారం

ప్రజాశక్తి- పిడుగురాళ్ల : అకాల వర్షాలతో పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఆదివారం రాత్రి పెద్ద పెద్ద ఉరుములు, వడగండ్ల వర్షంతో ప్రజలు బెంబెలెత్తిపోయారు. ఈదురు గాలుల పెద్ద ఎత్తున రావడంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెద్ద చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు సైతం నేలకు వరిగాయి. ప్రధాన రహదారిపై హోర్డింగ్‌లు పడిపోయాయి. రోజంతా విద్యుత్ సరఫరా నిలిచి ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు స్తంభించాయి. సున్నపు పరిశ్రమల్లో విద్యుత్ లేకపోవడంతో పనులు నిలిచాయి. ఈ పరిశ్రమలకు సరఫరా అయ్యే సున్నపురాళ్లు బట్టీల్లో గడ్డకట్టే ప్రమాదం ఉంది. దీనివల్ల ఎంతో ఆర్థిక నష్టం జరుగుతుంది. సున్నపు పరిశ్రమలు ఆగిపోవడంతో వందల మంది కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడ్డారు. మరోవైపు ప్రైవేటు పాఠశాలలు సైతం సెలవులు ప్రకటించాయి. విద్యుత్ లేకపోవడంతో ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్ పరీక్షల రాస్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. చీకటి గదుల్లో పరీక్షలు రాయడం ఇబ్బందిగా ఉందని వారు తెలిపారు. ఈదురు గాలుల వలన చెట్లు కూలిపోవడంతో పలు గ్రామాలకు వెళ్ళే రహదారులుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు పెద్ద చెట్టు గాలి వానకు కూలి పక్కనే ఉన్న కారు పై పడి కారు దెబ్బతింది.

దారికాచి.. అంగన్వాడీలను నిర్బంధించి..



సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో నందికొట్కూరు అంగన్వాడీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడకు అంగన్వాడీలు పిలుపునిచ్చిన నేపథ్యంలో వారిపై పోలీసులు తీవ్ర నిర్బంధం అమలు చేశారు. విజయవాడకు వెళ్లకుండా సోమవారం జిల్లాలోని పలుచోట్ల అంగన్వాడీ కార్యకర్తలను, నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకోవడంతోపాటు ఇతర జిల్లాల నుండి వస్తున్న వారినీ వివిధ చోట్ల అడ్డుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్‌స్టేషన్లతోపాటు ఇతర ప్రాంతాల్లోనూ నిరసనలు చేపట్టారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రాజెక్టుకు చెందిన 79 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి ఆరు వాహనాల్లో విజయవాడ వెళుతుండగా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం అడ్డరోడ్డు సమీపంలో సత్తెనపల్లి రూరల్ పోలీసులు అడ్డుకున్నారు. అంగన్వాడీలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అయితే తమను విడుదల చేయాలని, విజయవాడకు వెళ్లనివ్వాలని అంగన్వాడీలు పట్టుబట్టడంతో వారిని నియంత్రించేందుకు పోలీసులు స్టేషన్ గేట్లను మూసివేశారు. మధ్యాహ్నం తర్వాత వారితో సంతకాలు చేయించుకుని విడుదల చేశారు. వీరికి స్థానిక పుతుంభాక భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు.

ఇదిలా ఉండగా స్టేషన్‌లో ఉన్న అంగన్వాడీలను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించని ప్రభుత్వం ఇలా నిర్బంధ విధానాలు అమలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఉద్యమం ఇంకా ఉధృతం అవుతుందని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, పట్టణ కార్యదర్శి డి.విమల, సిఐటియు పట్టణ కార్యదర్శి ఆర్.పురుషోత్తం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.ప్రసాదరావు ఉన్నారు..

ప్రజాశక్తి - నరసరావుపేట

అంగన్వాడీలపై నిర్బంధం, అక్రమ అరెస్టులకు నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేసే హక్కును హరించేఆ ప్రభుత్వ తీరు ఉందన్నారు. నాయకుఉ డి.శివకుమారి, కె.రామారావు, సిలార్ మసూద్, హుస్సేన్, ఫాతిమా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, యు.రంగయ్య, వి.వెంకట్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

అంగన్వాడీలపై నిర్బంధాన్ని నిరసిస్తూ స్థానిక కారంపూడి రోడ్డులో సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి మాట్లాడారు. వినుకొండ నుండి 100 మంది పైగా అంగన్వాడీలను అడ్డుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు, రైళ్లు, ఇతర వాహనాల్లో వెళ్తున్న వారినీ పోలీసులు అరెస్టు చేశారని మండిపడ్డారు. నాయకులు ఎ.ఆంజనేయులు, మునివెంకటేశ్వర్లు, నాసర్‌బి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

అంగన్వాడీలపై నిర్బంధానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. పి.భారతి, ఎస్.బాబు, ఎం.విలన్స్, రాజు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పుల్లారావు ఖండన



నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేటలో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు

అరెస్టులు, ముందుస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. నిరసన తెలిపేవారిని అరెస్టు చేయడం పిరికిపంద చర్యని విమర్శించారు. నిర్బంధాలు మానుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రజాశక్తి-అమరావతి

అంగనవాడీలకు పోలీసులు అర్ధరాత్రి నోటీసులు ఇవ్వడం గృహ నిర్బంధాలు దారుణమని సిఐటియు మడల కార్యదర్శి బి.సూరిబాబు, నాయకులు షేక్ రఫీ విమర్శించారు. అమరావతి మండలానికి చెందిన వారిని తాడికొండ పోలీస్ స్టేషన్‌లో సాయంత్రం వరకు ఉంచారని మండిపడ్డారు.

వాలిపోయిన పైర్లు.. వాపోతున్న రైతులు



ప్రజాశక్తి బెల్లంకొండ

మండలంలోని పాపాయపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, మాచాయపాలెం, చంద్రాజుపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న బొప్పాయి, మునగ, టమాట, మొక్కజొన్న, నువ్వుల పంటలను ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య పరిశీలించారు. చంద్రాజుపాలేనికి చెందిన ఆది ఏడుకొండలు అనే రైతు మాట్లాడుతూ తాను మూడెకరాల్లో మునగ, ఐదెకరాల్లో నిమ్మ సాగు చేస్తున్నానని, వడగండ్ల వానతో నిమ్మ తోటలోని కాయలు పూర్తిగా రాలిపోయాయని, మునగతోట పూర్తిగా దెబ్బతిందని, రూ.4 లక్షల నష్టమని వాపోయాడు. విఆర్‌ఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిహెచ్ మాధవి వెంకట సైదయ్య, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

ఈదురు గాలులతో కురిసిన వర్షాలకు అచ్చంపేట మండలంలో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోనూరు, తాళ్లచెరువు



గ్రామాల్లో సుమారు 200 ఎకరాల్లో మొక్కజొన్న సాగవగా వర్షాలకు పైరంతా నేలకొరిగి నీటి పాలైంది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు వ్యవసాయ అధికారులను సంప్రదించారు. దీంతో మండల వ్యవసాయ అధికారిని షేక్ సుగుణ బేగం తాళ్లచెరువులో పొలాలను పరిశీలించారు. పంట నష్టంపై వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. తాళ్ళచెరువుకు చెందిన రైతు చెలికాని మల్లికార్జునరావు తాను మూడెకరాల్లో మొక్కజొన్న సాగు చేశానని, రూ.రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టానని అధికారుల ఎదుట వాపోయాడు. షేక్ సైదావలి, తుమ్మ రాజారెడ్డి, షేక్ సిద్దావలి సైతం తమకు వాటిల్లిన నష్టాన్ని అధికారుల ఎదుట వివరించారుల.

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరులో వడగండ్ల వాన కురిసింది. ఈదురు గాలులు ధాటితో విద్యుత్ తీగలు తెగిపోగా, ఫ్లెక్సీ బోర్డులు ఊడిపడ్డాయి. గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి పక్కనే ఉన్న భారీ చింతచెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో అవి తెగిపోయి సాతులూరు, చందవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచింది. సాతులూరు - చందవరం మార్గంలో రైల్వే గేట్ వద్ద సిగ్నలింగ్ వ్యవస్థలో లోపం తలెత్తి సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 11 గంటల వరకూ వాహన రాకపోకలు స్తంభించాయి. ఇరువైపులా సాధారణ వాహనాలు, విద్యాసంస్థల వాహనాలు భారీగా నిలిచి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంత మంది విద్యార్థులు కాలినడకన వెళ్లారు. కొందరు 20 కిలోమీటర్లు చూట్టూ తిరిగి వెళ్లారు. గేటు వద్ద సమాచారం సరిగా ఇచ్చేవారు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు సాతులూరు, చందవరం గ్రామాల్లో మొక్కజొన్న పైరు పూర్తిగా నేలావాలింది. శనగ, మిర్చిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తాము కోలుకునే పరిస్థితి కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.



ప్రజాశక్తి - నరసరావుపేట

మండలంలోని పమిడిపాడు, రావిపాడు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. మండలంలో 125 ఎకరాలకు పైగా మొక్కజొన్న నేల వాలిందని ప్రాథమిక అంచనా వేసినట్లు జిల్లా శిక్షణా కోఆర్డినేటర్ ఎం.శివకుమార్, ఎడిఎ పి.మస్తానమ్మ తెలిపారు. నష్టంపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు బ్రహ్మయ్య, గోపిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు గోపి నాయక్, లావణ్య, ఉమారాణి, విఆర్వో అనిల్ పాల్గొన్నారు.



ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలి : రైతు సంఘం

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.గోపాలరావు డిమాండ్ చేశారు. మిర్చి, మొక్కజొన్న, పెసర, కంది, మినుము తదితర పంటలు, అరటి, బొప్పాయి, మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. తెగుళ్ల వల్ల మిర్చి రైతులు మూడేళ్లపాటు వరుసగా దెబ్బతిన్నారని, పీకల్లోతు అప్పుల్లోనూ ఈ ఏడాది మిర్చి సాగు చేయగా చివరి దశలో వానలు మళ్లీ ముంచాయని ఆవేదన వెలిబుచ్చారు. కళ్లాల్లోని పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్, శిల్పలిన్ పట్టాలనూ ప్రభుత్వం సమకూర్చలేదని విమర్శించారు. అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లెదుటే పాడవుతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని, అయినా రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలనే తలపిస్తున్నాయిగాని రైతులను ఆదుకునేందుకు చర్యలు లేవని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొక్కుబడి చర్యలు మానుకుని రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మిర్చికి రూ.50 వేలు, ఇతర పంటలకు రూ.25 వేలు తక్షణ పరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు.



సమస్యలపై ఆశాల వినతి

ప్రజాశక్తి-నాదెండ్ల

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ ప్రియాంకకు ఆశాలు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఆశా వర్కర్లకు పిహెచ్‌సిలో సంబంధం లేని పనులను చేయిస్తుండడంతో పని భారం పెరిగిందని చెప్పారు. పైగా రాజకీయ కక్షతో అక్రమంగా తొలగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. విధి నిర్వహణలో మరణించిన ఆశ వర్కర్ల స్థానంలో కొత్త నియామకాల సందర్భంగా వారి కుటుంబీకులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, రెగ్యులైజేషన్, ఇతర సమస్యలపై జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేయనున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు, ఎం.విల్సన్, ఆశా వర్కర్లు కుమారి, సుజాత, రత్నకుమారి, స్వప్న, మేరీ, సరళ, జ్యోతి, రమణ పాల్గొన్నారు.

ఎక్కడికక్కడే అంగన్వాడీల నిర్బంధం

ప్రజాశక్తి - మంగళగిరి

సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ బాట పట్టిన అంగన్వాడి కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున సోమవారం అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరారు. వారిలో అనంతపురం సత్య సాయి , ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన సుమారు 80 మంది అంగన్వాడి కార్యకర్తలు ఆయాలను పెదకాకాని పోలీస్ స్టేషన్ తరలించారు. సమాచారం అందుకున్న మండలం సిఐటియు కార్యదర్శ నన్నపనేని శివాజీ అక్కడికి చేరుకొని అంగన్వాడీ లను పోలీస్ స్టేషన్ కు తరలించి అదుపులోకి తీసుకోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న వారిని అనగదొచ్చే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కోసం అసెంబ్లీ బాట పట్టిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలను వెంటనే పంపించాలని పట్టు పట్టడంతో పోలీసులు వారందరినీ వ్యక్తిగత పూజిత పై విడుదల చేశారు.



పెదకాకాని పోలీస్ స్టేషన్‌లో



పొన్నూరులో

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ :అంగన్వాడిల చలో విజయవాడకు పిలుపునివ్వగా వివిధ ప్రాంతాల నుండి విజయవాడకు తరలి వెళ్తున్న 85 మంది మహిళలను మంగళగిరి రూరల్ పోలీసులు టోల్గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారిని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వినుకొండ, ఫిరంగిపురం, చిలకలూరిపేట తదితర ప్రాంతాలకు చెందిన వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీస్ స్టేషన్ కు తరలించిన అంగన్వాడీ కార్యకర్తలను సిఐటియు నేతలు, వై కమలాకర్ రావు, వీసం జవహర్ లాల్ లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ పరామర్శించారు.



తుళ్లూరు స్టేషన్‌లో

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ :అంగన్వాడి సమస్యలు పరిష్కరించేందుకు చేపట్టిన చలో విజయవాడకు వెళుతున్న సిఐటియు నాయకులను అంగన్వాడీ టీచర్లను పొన్నూరు అర్బన్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు :తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం సోమవారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న అంగన్వాడీ లను పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని పెదపరిమి, తుళ్లూరు గ్రామాలకు చెందిన అంగన్వాడీలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందినవారిని అదుపులోకి తీసుకొని తుళ్లూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. జీవో 1 కి వ్యతిరేకంగా చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంను భగ్నం చేసే యత్నాల్లో భాగంగా తుళ్లూరులో ఆదివారం అర్ధరాత్రి దాటాక సిపిఎం నాయకులు పేరం బాబురావు, పి వెంకటేశ్వరరావు , మందడంలో ఎర్రమనేని శ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కొద్దిగంటల అనంతరం విడిచిపెట్టారు.



రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న జొన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో సోమవారం పర్యటించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. మొక్కజొన్నకు 50,000 జొన్నకు 40 వేలు, పసుపు అరటి మిర్చి పెసర పంటలకు బీమా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు వి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పసుపు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్


పసుపు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు భీమిరెడ్డి జానారెడ్డి కోరారు. గత కొద్దిరోజుల నుండి పడుతున్న అకాల వర్షాలకు దుగ్గిరాల మంగళగిరి కొల్లిపర మండలాల్లోని రైతులు ప్రధాన పంటగా పసుపును పండిస్తారని నేడు వారంతా తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం ఆర్ బి కె కేంద్రాల ద్వారా వర్షాలకు దెబ్బతిన్న అరటి మొక్కజొన్న పంటలను మాత్రమే లెక్కిస్తున్నారని కానీ పసుపు పంట రైతులకు కనపడని నష్టాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. పసుపును వండి కళ్లల్లో ఆరబెట్టి న సమయంలో పడిన వర్షాలకు ఎర్రగా ఉండాల్సిన పసుపు నల్లగా మారుతుందని దీనివల్ల ధర మార్కెట్లో తగ్గుతుందన్నారు. కళ్లల్లో ఉన్న పంటను రోజు తిరగబెట్టాల్సి ఉంటుందని కానీ అలా తిరగవేసే అవకాశం లేకపోవడంతో నష్టం వాటిల్లుతుందని చెప్పారు. పట్టాలు కప్పినా.. కప్పకపోయినా... రైతులకు కనపడని నష్టం మిగిల్చిందని... ఈ క్రమంలో ప్రభుత్వం పసుపు రైతులను కూడా ఆదుకోవాలని కోరారు.

ఓదెల మీద పంటకు మొలకలు


ప్రజాశక్తి - పెదనందిపాడు : అకాల వర్షాలకు మండలంలో మిర్చి, మొక్కజొన్న, కంది, శనగ పంటలు తీవ్రంగా దెబ్బతింటు న్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రాజుపాలెం గ్రామా నికి చెందిన నూతల పాటి హనుమంత రావు అనే కౌలు రైతు మూడు ఎకరాల పొలంలో కంది సాగు చేశారు. దిగుబడులు ఆశాజనకంగా లేకపోయినా, పెట్టుబడి అయిన వస్తుందని ఆశించారు, కానీ ఈ అకాల వర్షాలతో కోసి ఓదెల మీద ఉన్న పంట మొలకెత్తే ప్రమాదం ఉందని దిగుబడి మరింత తగ్గుతుందని పేర్కొన్నారు, శనగ పంట కూడా ముందు సాగు చేసిన రైతులు పంట నూర్పిడి చేసుకుని గింజలు ఇళ్లకు తెచ్చుకున్నారు. కానీ గతంలో కురిసిన అధిక వర్షాల వల్ల పల్లపు పొలాల రైతులు ఆలస్యంగా సాగు చేశారు. మండలంలోని వరగాని, నాగుల పాడు, నందిపాడు, ఏబీ పాలెం, రావిపాడు, గోగుల మూడి కత్రపాడు, పుసులూరు గ్రామాలలో పంట ఇంకా పొలాల మీదే ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాల వల్ల శనగ గింజ రంగు నాణ్యత దెబ్బతిని, దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి తెలియ జేయాలని కోరుతున్నారు.



రాజుపాలెంలో తడిచిన కంది ఓదెలు



నందిపాడులో శనగ కుప్పల మధ్యకు చేరిన వర్షపు నీరు



జ్ఞానదివ్యను అభినందిస్తున్న మేయర్

జ్ఞానదివ్యకు మేయర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

నాగం జ్ఞానదివ్య మే1వ తేదీ నుండి కేరళలో జరిగే ఆసియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్-2023లో ఉత్తమంగా రాణించి, గోల్డ్ మెడల్ సాధించాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ఆకాంక్షించారు.నాగం జ్ఞానదివ్య రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని, పలు విభాగాలలో వివిధ మెడల్స్ గెలుపొందిందన్నారు. అదేవిధంగా మే 1వ తేదీ నుండి 6వ తారీఖు వరకు కేరళ రాష్ట్రంలోని అలప్పిలో జరగనున్న ఆసియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌నకు ఎంపికైన సందర్భంగా మేయర్‌ను జిఎంసిలోని ఆయన ఛాంబర్‌లో కలవగా, మేయర్ వారిని అభినందించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లెబోయిన శ్రీవల్లి, బూసి రాజలత, కోచ్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలీ మృతి

ప్రజాశక్తి - తెనాలి :కూలి పనిచేస్తున్న బోనకుర్తి రాజు (45) గుండె పోటుతో కుప్పకూలి మరణించాడు. సేకరించిన వివరాల ప్రకారం గురవయ్య కాలనికి చెందిన రాజు ఓ మున్సిపల్ కాంట్రాక్టర్ దగ్గర కూలి పనికి వెళుతుంటాడు. అదే క్రమంలో సోమవారం చెంచుపేటలో పనికి వెళ్లిన రాజు పని ముగించిన తరువాత ఇంటికి వెళ్లేందుకు చేతులు, కాళ్లు శుభ్రం చేసుకుంటుండగా ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. అందరూ ఫిట్స్ గా భావించి అతనిని తెనాలి ప్రభుత్వ వైద్యశాల కు తరలించగా, వైద్యులు పరిశీలించి అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు నిర్ధారించారు.

స్పందనకు పది అర్జీలు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 10 అర్జీలు అందినట్లు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. రేషన్ కార్డు, కల్లుగీత కార్మికుల సమస్య, నివేశన స్థలం, ఇన్కమ్ సర్టిఫికెట్, అడంగల్ వన్ బి, పట్టాదార్ పాస్ పుస్తకం , ఇంటి వివాదం, ఇతర ఒక సమస్యపై అర్జీలు అందినట్లు తెలిపారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు.

పోషణ్ పక్వాడ పక్షోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు



చిరు ధాన్యాలు ఆహారంలో తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలపై సంబంధిత శాఖల అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారితో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పక్షోత్సవ కార్యక్రమం మార్చి 20 నుండి నుండి ఏప్రిల్ 3వ తేది వరకు జరుగుతుందన్నారు. 0-6 ఏళ్ల వయస్సు పిల్లల్లో, కిషోరి బాలికలు, గర్భవతులు, బాలింతలకు లోప పోషణ నివారణ, రక్తహీనత నివారణకు మిల్లెట్లను ఆహారంలో తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విస్తత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ ఏడాదిని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ మిల్లెట్స్ (చిరు ధాన్యాల) సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి, జెడ్‌పి సిఈఓ మోహన్ రావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓబీసీ కులగణన సాధనకు

28, 29 తేదీల్లో ఆందోళనలు

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు

దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో ఓబిసి కులగణన చేపట్టాలని, చట్ట సభల్లో బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బిసిల రిజర్వేషన్లు పెంచాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 28, 29 తేదీల్లో ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలను జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. సోమవారం చుట్టుగుంటలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 28న మహాధర్నా, 29న దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు ఈ దీక్షలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి బిసి సంఘాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. బిజెపి పార్టీ మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంటరీ నేతలను ఆహ్వానిస్తున్నామని కేసన చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు మొదలై అదానీ, రాహుల్‌గాంధీ రాగం తప్ప, బిసిల సమస్యలపై కనీసం చర్చ జరగట్లేదన్నారు. చేయాల్సిన అధికార పక్షం చేయకపోతే, అడగాల్సిన ప్రతిపక్షాలు కూడా అడగట్లేదన్నారు. ఈ నేపథ్యంలో బిసి సమస్యలపై జరుగుతున్న ఆందోళనలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



గాంధీపార్క్ పనుల తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

గాంధీ పార్క్ పనులు వేగంగా చేయాలని, పనుల్లో జాప్యం లేకుండా షిఫ్ట్‌ల వారిగా కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ గాంధి పార్క్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్కు పనులు వేగంగా పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మార్చి నెలలోనే పార్క్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. పనులను ఎప్పటికప్పుడు ఇంజినీరింగ్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేయాలన్నారు. పార్క్‌లో గ్రీనరి పనులు వేగవంతం చేయాలని ఏడిహేచ్‌ని ఆదేశించారు. పర్యటనలో ఈఈలు కోటేశ్వరరావు, కొండారెడ్డి, డిఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి, కల్యాణరావు, ఏడిహెచ్ రామారావు, ఏ.ఈ.లు రాంబాబు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న నగర కమిషనర్

పల్నాడు స్పందనకు 116 ఫిర్యాదులు

ప్రజాశక్తి - నరసరావుపేట

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. భూ సమస్యలు, పెన్షన్లు, ఇంటి నివేశన స్థలాలు, ఉద్యోగ,ఉపాధి, రుణాలు, మౌలిక వసతులు కల్పించాలని తదితర సమస్యలకు సంబంధించి 116 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పాల్గొన్నారు.



గతంలో ఫిర్యాదు చేసినా

తన భూమికి తూర్పు వైపున ఉన్న పోరంబోకు కింద ఉన్న వాగును కొందరు వ్యక్తులు ఆక్రమించి వాగును తొలగించి ఆ ప్రదేశంలో గడ్డి పెంచుకుంటున్నారని, దానివలన వాగు నీరు తమ భూమిపై పడి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ముప్పాళ్ళ మండలం కుందూరు వారిపాలేనికి చెందిన బొక్కిసం కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గత ఏడాది అక్టోబర్‌లో స్పందనలో అర్జీ దాఖలు చేసినప్పుడు ఈ సమస్యను ఇరిగేషన్ ద్వారా ముప్పాళ్ళ తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారని, ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని తెలిపారు.



మరొకరి పేరుతో ఇంటి పన్ను

తన ఇంటిని తనకు తెలియకుండా పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్ను మరొకరి పేరుతో నమోదు చేసి తనని బెదిరిస్తున్నారని పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన దగ్గుపాటి రత్నకుమారి ఫిర్యాదు చేశారు. 20 ఏళ్ల క్రితం తన మామయ్య దగ్గుపాటి దేవయ్యకు ఎస్సై కాలనిలో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నిర్మించిన ఇంటిని తన పేరుతో రాసి ఇచ్చారని అప్పటినుండి తానే ఇంటిలో ఉంటూ ఇంటి పన్నులు కరెంటు బిల్లులు సంబంధించిన పనులన్నీ చెల్లించుకుంటూ తనకు స్వాధీన అనుభవంలో ఉన్నానని తనకు చదువు లేకపోవడంతో పంచాయతీ సెక్రటరీ తన పేరును తొలగించి కమలమ్మ పేరును నమోదు చేసి ఇంటి పన్నులో పేరు మార్చారని బాధితుల ఆవేదన వ్యక్తం చేసింది.

చిన్నారులను ఆదుకోవాలి

గుండెపోటుతో తండ్రి 5 ఏళ్ల క్రితం మతి చెందగా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న తల్లి 15 రోజుల క్రితం మతి చెందగా 85 ఏళ్ల వద్ధురాలైన చిన్నారుల అమ్మమ్మ మస్తానమ్మ సంరక్షణలో ఉన్న చిన్నారి అక్క చెల్లెళ ్ళ యామిని,తులసి లను ఆదుకోవాలని 20 వార్డు టిడిపి నాయకురాలు బొప్పూడి వెంకాయమ్మ జిల్లా కలెక్టర్ ను కోరారు. చిన్నారులకు వద్ధురాలైన అమ్మమ్మ మినహా ఎవరూ లేరని కటిక పేదరికం లో ఉన్నారని చుట్టుపక్కల ఉన్న స్థానికుల సహాయ సహకారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. తల్లి చనిపోతే మట్టి ఖర్చులకు టిడిపి భాద్యులు డాక్టర్ చదలవాడ ఆర్థిక సాయం చేశారని పేర్కొన్నారు.చిన్నారులకు వసతి గృహంలో చదువుకునేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. చిన్నారులకు సహాయం చేయదలిస్తే 9703599587 నంబర్ నందు సంప్రదించాలని ఆమె కోరారు.

ఎమ్మెల్యే అవినీతిపై ఫిర్యాదు



ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అవినీతిపై త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో చర్చించడానికి మేము సిద్ధమని కలెక్టర్, ఎస్పీ న్యాయ నిర్ణేతలుగా ఉండాలని టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్పందనలో కోరారు. ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి, అక్రమాల పై జిల్లా కలెక్టర్,ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇసుక,మట్టి,అక్రమ లేఔట్, కల్తీ పాల మాఫియాకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఉగాది రోజున ఉదయం 10 గంటలకు ఆధారాలు తీసుకొని కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధికి వస్తానన్నారు.

అనాధ కవలలకు రూ 25 వేల సాయం...

నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువు ఇంటిగ్రేటెడ్ ఎయిడెడ్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న చెవుడు, మూగ అనాధ కవల పిల్లలైన సయ్యద్ జానీబాష, సయ్యద్ జానీ బేగం లకు సహాయం చేయాలని ఈనెల 9 న మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో పాఠశాల అధ్యాపకురాలు కవల పిల్లలైనా సయ్యద్ జానీ భాష, సయ్యద్ జానీ బేగంలకు పుస్తకాలు బట్టలు కొనుగోలుకై ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ ని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శివ శంకర్, జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ లు రూ 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.



వికలాంగ బాలునికి కలెక్టర్ సాయం

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన గ్రామోదయం కార్యక్రమాన్ని గత శుక్రవారం వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో స్థానికుడైన రమేష్ యాదవ్ కుమారుడు బద్దెల అభిషేక్ యాదవ్‌కు వైకల్యం ఉన్నా సాంకేతిక కారణాల వల్ల పింఛను అందడం లేదని కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై కలెక్టర్ స్పందించి సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో అభిషేక్ యాదవ్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం బాలునికి కంటికి సంబంధించిన వైద్యసేవలు తక్షణమే అందించే ఏర్పాటు చేయాలని డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రంగారావును ఆదేశించారు. పింఛన్ మంజూరులో సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.



చలో ఢిల్లీ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - నాదెండ్ల

కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కోసం 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీకి తరలిరావాలని సిఐటియు చిలకలూరిపేట మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు కరపత్రాలను నాదెండ్ల మండలం గణపవరంలో ఆటో డ్రైవర్లకు అందించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎం.విల్సన్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

నీలేశ్వరపాలెంలో 'కాశీనగర్ 1947 చిత్రీకరణ

ప్రజాశక్తి - అచ్చంపేట : మండలంలోని నీలేశ్వరపాలెం గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో శ్రీగణేష్ దేవి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రాయదుర్గం రమాదేవిరెడ్డి నిర్మిస్తున్న 'కాశీ నగర్ 1947' సినిమాలోని కొన్ని సన్నివేశాలను సోమవారం చిత్రీకరించారు. అచ్చంపేట, సత్తెనపల్లి పరిసర ప్రాంతాలతో పాటు కంటెపూడి శివాలయం, ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు, బొల్లారం, మాదల పరిసర ప్రాంతాల్లో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. టీవీ, సినిమా నటులు జెన్ని, కేవీఎల్ నరసింహారావుపై పలు సన్నివేశాలను చిత్రీకరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వల్లెం చెన్నకేశవనాయుడు ప్రతి నాయకుడి పాత్రలో జగన్నాథ పట్నాయక్‌గా, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాత్రలో షేక్ సైదా నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చిత్త జల్లు ప్రసాద్ బిఎ వ్యవహరిస్తుండగా కెమెరామెన్‌గా జి.కృష్ణనాయుడు, దేవకి మురళీకష్ణ, సంగీతం లక్ష్మణ సాయి, పాటలు జి.సీతారామ చౌదరి, ఎల్‌ఐసి రఘుబాబు, ఫైట్స్ హుస్సేన్ భాయ్, కొరియోగ్రాఫర్ బండ్ల రామారావు సమకూరుస్తున్నారు.



వెల్లటూరులో డ్రోన్‌తో రీసర్వే

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరులో సోమవారం డ్రోన్‌తో భూ రీ సర్వే చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహశీల్దార్ శర్మ తెలిపారు. భూముల సరిహద్దులను శాస్త్రీయంగా నమోదు చేస్తామని, రైతుల భూములకు సంబంధించి కచ్చితంగా సరిహద్దులు నిర్ణయిస్తామని మండల సర్వేయర్ శ్రీనివాసరావు చెప్పారు. తమకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐఒఎస్ అధికారి పార్థసారథి, సచివాలయ సర్వేయర్లు దానియేలు, ఆంజనేయులు, సర్పంచ్ మైల చిన్న వీరయ్య, వైస్ ఎంపిపి టి.కోటిరెడ్డి, పి.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు వంట సామగ్రి, ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి - అచ్చంపేట

మండలంలోని చెరుకుంపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.12 వేలతో వంట సామగ్రి, ప్లేట్లను సమకూర్చారు. సర్పంచ్ చింతగుంట్ల అనురాధ హనుమంతరావు, పాఠశాల హెచ్‌ఎం యనోశ్‌బాబుకు వీటిని ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు ఎస్.శేషమ్మ, గ్రామాభివృద్ధి సంఘం ప్రెసిడెంట్ టి.శౌరెడ్డి, ఎం.భద్రయ్య, సత్యనారాయణరెడ్డి, దశరథ రామయ్య పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్లలో ఇటీవల సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటనలో బాధితులు పొత్తూరి రామయ్య కుటుంబానికి జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా రూ.10 వేల సాయాన్ని సోమవారం అందించారు. దీంతోపాటు దుస్తులు అందించారు. మాజీ ఎంపిపి కె.వీరారెడ్డి, కౌన్సిలర్ జె.సుబ్బారావు, ఎం.శేషిరెడ్డి, ఎన్.శ్రీకాంత్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

అసెంబ్లీలో ఘటనపై టిడిపి నిరసన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

శాసన సభలో టిడిపి ఎమ్మెల్యేపై దాడి దుర్మార్గమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు దుయ్యబట్టారు. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినుకొండలో నిరసన తెలిపారు. తొలుత ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జీవీ ఆంజనేయులు పూలమాలలేశారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు పివి సురేష్‌బాబు అధ్యక్షతన చేసిన ధర్నాలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అసెంబ్లీని వైసిపి అబాసుపాలు చేస్తోందని, అసెంబ్లీ చరిత్రలో ఇది చీకటి రోజని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు మత్తు పదార్థాలు సేవించి సభకు వచ్చినట్లు ఉందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఓడిపోవడంతో సిఎం ఆగ్రహించారని, ఈ అసహనాన్ని వారు ఇలా వ్యక్తం చేశారని ఆరోపించారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అచ్చంపేట మెయిన్ రోడ్డులో ఇడిపి మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం ఆధ్వర్యంలో 50 మందితో రోడ్డుపై బైఠాయించారు. అయితే నిరసనకు అనుమతి లేదంటూ ఖాళీ చేయాలని ఎస్‌ఐ కె.రవీంద్ర ఆదేశించారు. అయినా వారు లేవకపోవడంతో వారివైపు వాహనాన్ని పోనిచ్చారు. దీంతో ఆ



అచ్చంపేటలో టిడిపి శ్రేణుల నిరన

వాహనాన్ని టిడిపి శ్రేణులు చుట్టుముట్టాయి. తోపులాట తలెత్తింది. అరగంటపాటు ఉద్రిక్తత నెలకొంది. ఆశీర్వాదం, పెద్దశీను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కొంతసేపటికి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ స్టేషన్‌కు చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అచ్చంపేట రాజీవ్ నగర్ కాలనీలో 'ఇందే ఖర్మ మన రాష్ట్రానికి' ప్రచారం నిర్వహించారు. చల్లా అనుప కళ, టి.ఎబ్బారావు, ఎం.గిరిబాబు, పి.శ్రీనివాసరావు, వెంకయ్య, శామ్యూల్, లక్ష్మీనారాయణ, థామస్ పాల్గొన్నారు. నరసరావుపేటలో గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, నాయకులు కె.కిరణ్, జి.జనార్ధన్ బాబు, ఎం.రామారావు, పి.రాయప్ప పాల్గొన్నారు.

అవన్నీ సాధారణ జ్వరాలే : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-ఈపూరు


పరిసరాలు పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలు దరిచేరవని పల్నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.శోభారాణి అన్నారు. మండలంలోని కొచ్చర్ల తండాలో 11 మంది జ్వరంతో బాధపడుతుండడంతో కొచ్చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డి.నాగేంద్రబాబు నాలుగు రోజులుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తండాను వైద్యాధికారి సోమవారం సందర్శించారు. సాధారణ జ్వరాలేనని, అందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోపెల దేవరాజ్, డాక్టర్ డి.నాగేంద్రబాబు, ఎంపిహెచ్ఇఒ కె.సాంబశివరావు, ఎంపిహెచ్‌ఎస్ మహమ్మద్ మూసా కలీం, ఎఎన్‌ఎం రామలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ'పై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి, పెదనందిపాడు

ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాగులపాడు, నం దిపాడు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలు పంచుతూ ప్రచా రం నిర్వహించారు, రైతు సంఘం నాయ కులు కొత్త వెంకట శివరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పొరేట్ పరం చేసేం దుకు తెచ్చిన మూడు నల్ల చట్టాలు, విద్యుత్ బిల్లు రద్దుకై రైతులు సంవత్సరం పైగా నడిపిన చారిత్రాత్మక ఉద్యమానికి తలవంచిన ప్రభుత్వం చట్టాల రద్దు ప్రకటించింది, రైతు సంఘాలతో చర్చించి ఈ నిర్ణయం తీసుకుంటామని నేటికీ అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును రద్దు చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతాంగం అప్పులను రద్దు చేయాలని, అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీకి నిధులు పెం చాలని, కార్మిక హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని తదితర ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం మండల కార్య దర్శి మద్దూరి రమణ, కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, దేవర కొండ శ్రీను పాల్గొన్నారు.



నాగులపాడులో ప్రచారం నిర్వహిస్తున్న రైతు, కార్మిక సంఘం నాయకులు



మంగళగిరిలో రైస్ మిల్లు కార్మికులకు పంపిణీ చేస్తున్న కరపత్రాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో రైస్ మిల్ కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురవయ్య, సాంబశివరావు, షేక్ వలి, చంటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి రూరల్ మండలం చిన కాకానిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి మండల అధ్యక్షులు జి.బాబువరప్రసాద్ మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర చట్టం చేసే వరకు తమ పోరాటం కొనసాగు తుందని అన్నారు. సిఐటియు రూరల్ మండల కార్యదర్శి వట్రం పూర్ణయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.శంకరరావు పాల్గొన్నారు.



చినకాకానిలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



మండల వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఈ నెల 21వ తేదీన అన్ని జిల్లాల డిఎంహెచ్ఒ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించేందుకు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం పెదనందిపాడు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారికి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండల ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మద్దూరి సరిత మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఆశా వర్కర్స్ కు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న పదివేల రూపాయల జీతాన్ని ఒకేసారి చెల్లించాలని, ప్రభుత్వ సెలవులు మెటర్నిటీ సెలవులు, క్యాజువల్ లీవులు ఆశా వర్కర్స్ కు అమలు చేయాలని తదితర డిమాండ్లతో వినతి పత్రం అందజేశామని అన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి పి సరళ, టి రత్నకుమారి, టి సువర్ణ, వి పద్మ, కె చిన్ని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ పాదయాత్రలు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో నాయకుల పాదయాత్రలు కొనసాగుతున్నాయి. సోమవారం 12వ రోజు పాదయాత్రలు పట్టణంలో వివిధ వార్డుల్లో నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.సలీం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో పేద,మధ్య తరగతి ప్రజల ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

రేపు ఉగాది బాలోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్: ఈ నెల 22 ఉదయం 10 గంటలకు ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్‌లో ఉగాది బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు కాన్ఫిడరేషన్ ఆఫ్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ తాడేపల్లి అధ్యక్షులు జి ఎస్ ఆర్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సోమ వారం అరవింద హైస్కూల్లో విలేకరుల సమావేశం నిర్వహించి బాలోత్సవం బ్రోచర్ను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ తాడేపల్లి-మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలోని అపార్ట్మెంట్స్ లో ఉన్న బాలల విద్యా, వైజ్ఞానిక అభివద్ధి కోసం తల్లిదండ్రులతో ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కల్చరల్, అకాడమిక్ తదితర 25 విభాగాలలో బేబీ జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో ఫ్యాన్సీ డ్రెస్, రైమ్స్, విచిత్ర వేషధారణ, క్లాసికల్ డాన్స్, దేశభక్తి



గీతాలాపన, ఏకపాత్రలు, జానపద నృత్యం, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తత్వం తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి పోటీలు నిర్వహించిన అనంతరం బహుమతి ప్రధానోత్సవం సభ మధ్యాహ్నం మూడు గంటల 3:30 గంటలకు జరుగుతుందని అన్నారు. సమావేశంలో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్య దర్శి పి లక్ష్మి,, ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ పి. గిరిజ, ప్రజానాట్యమండలి నాయకులు కొట్టే కరుణాకర రావు, ఎస్ కే కాలేషా, జి అవినాష్ రెడ్డి, బిట్రా రామారావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురు వైసిపి ఎమ్మెల్యేలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తుళ్లూరు: అసెంబ్లీ లో స్పీకర్ సాక్షిగా తమపై దాడి చేసిన నలుగురు వైసిపి ఎమ్మెల్యే లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి ఎమ్మెల్యేలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.సోమవారం రాత్రి టిడిపి ఎమ్మెల్యేలు డి బాల వీరాంజనేయులు స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బేదాళం అశోక్,మంతెన రామరాజు,నిమ్మల రామానాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వైసిపి ఎమ్మెల్యేలు టిజెఆర్ సుధాకర బాబు,చింతలపూడి ఎలీషా, వె ల్లం పల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు తమపై దాడి చేశారని టిడిపి ఎమ్మెల్యేలు ఫిర్యాదులో పేర్కొ న్నారు. చీకటి జీవో నంబర్ 1 పై అసెంబ్లీ లో ప్రభు త్వాన్ని ఎండ గడతామని భావించిన ప్రభుత్వం కుట్రతో తమపై ఎమ్మెల్యేల చేత దాడి చేయించిందని నిమ్మల రామానాయుడు అన్నారు. తుళ్లూరులోని పిహెచ్‌సి వద్ద బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్న టిడిపి ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యే పై దాడిచేసిన వైసిపి ఎమ్మెల్యే లను సస్పెండ్ చేయాలని,సిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. **తెనాలి:** అసెంబ్లీలో చోటు చేసుకున్న పరిణామాలపై నిరసన వ్యక్తం చేస్తూ చినరావూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు నివాళులర్పించాయి. సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించారు. పోలీసుల హెచ్చరికతో అక్కడి నుంచి మరో ప్రాంతానికి వెళ్లి సీఎం పోస్టర్లను దహనం చేశారు. **మంగళగిరి:** టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గౌతమ్ బుద్ధ రోడ్డుపై నిరసన కార్యక్రమాలు జరిగాయి.

స్వచ్ఛత పురస్కారాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ లోసాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ప్రతిభ కనబరిచిన మహిళలకు స్వచ్ఛత పురస్కారాలు ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమిషనర్ యు. శారదా దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యక్తిగత, స్వయం సహాయక సంఘములు, చిన్నతరహా పరిశ్రమలు, సామాజిక మరుగు దొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడి చెత్త వినియోగం వంటి విభాగాల్లో ఈపురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 22 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన వారికి జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేస్తామని వివరించారు.



ఘనంగా ఫార్మసీ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రెహమాన్ సోమవారం తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సెక్రెటరీ బెటర్ నజీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చదువుకునే దశలోనే నైపుణ్యాలను వెలికి తీసి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ జి జాన్ పాల్ మాట్లాడుతూ కష్టించేతత్వం క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. విజేతల కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిస్టర్ మరియ సుందరి, నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారికి టిఫిన్ బండి అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామానికి చెందిన చెరువు వ్యాపారి అంబడిపూడి జ్యోతి అనే మహిళకు సోమవారం సాయంత్రం తెలుగుదేశం నాయకులు టిఫిన్ బండిని అందజేశారు. జీవనోపాధి కోసం అద్దె బండిపై చిరు వ్యాపారం చేస్తున్న జ్యోతి తమకు బండి కావాలని తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు అర్జీ రూపంలో విన్నవించుకోవడంతో స్పందించిన నారా లోకేష్ జ్యోతికి టిఫిన్ బండిని, తెలుగుదేశం తాడేపల్లి మండల నాయకులు అమర సుబ్బారావు ద్వారా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి ప్రాతూరు గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, కోటేశ్వరరావు, తెలుగు మహిళా నాయకురాలు దాసరి రాజి, నెమలి కంటి బ్రిడ్జిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డోలక్ విద్వాంసుడు బుల్లెబ్బాయికు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్



మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్టీఆర్ శకపురు షుని శతజయంతి ఉత్స వాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్ లో సోమవారం శ్రీకృష్ణార్జునయుద్ధం చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ డోలక్ విద్వాంసుడు, కళా కారుడు గురిందపల్లి బుల్లెబ్బాయిను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

లాసెట్ కన్వీనర్‌గా సత్యనారాయణ నియామకం



ప్రజాశక్తి-ఎఎన్‌యు

నాగార్జున యూనివర్సిటీ గణిత శాస్త్ర అధ్యాపకులు బి.సత్యనారాయణ ఏపీ లా సెట్ 2023 కన్వీనర్ గా ఎంపికయ్యారు. వర్సిటీ ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులను సోమవారం అందుకున్నారు. ఈ సందర్భం గా విసి పి రాజశేఖర్ మాట్లాడుతూ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించి వర్సిటీకి ఉత్తమ పేరును తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి కరుణ, ఓ ఎస్ డీ సునీత, పాల్గొన్నారు.

ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డుకు దరఖాస్తులు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఘనవ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మహిళకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డును నగరపాలక సంస్థ తరుపున అందచేయనున్నామని, ఆసక్తి కల్గిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాల శుద్ధికరణ, చెత్తవిభజన, చెత్తతో కళాకృతుల తయారీ, తడి పొడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువుల తయారీ విభాగాలలో కృషి చేస్తున్న మహిళలు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు తమ దరఖాస్తును ఈ నెల 23న నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, ప్రజారోగ్య విభాగంలోని ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ రవీంద్రనాయక్‌కు అందజేయాలన్నారు. ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అవార్డు ప్రధానం చేస్తామన్నారు. అదనపు వివరాల కోసం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ (93460 42251)ను సంప్రదించవచ్చని తెలిపారు.

గుంటూరు రైల్వే స్టేషన్ అబివృద్ధికి రూ.125 కోట్లు

గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్

ప్రజాశక్తి-గుంటూరు

ఆత్మనిర్భర భారత్ అభియాన్ పథకంలో గుంటూరు రైల్వే పనులకు రూ.125 కోట్లు విడుదలపై గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ హర్షం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్, నంద్యాల, విజయవాడ, తెనాలివైపు నుండి గుంటూరు జంక్షన్ ద్వారా ట్రాఫిక్‌ను ఎదుర్కొనటానికి ప్రస్తుతం ఉడ్డంకులు ఎదుఅడ్డనివారించటానికి గుంటూరు రైల్వే స్టేషన్ పునర్నించటానికి కేంద్రం రూ.125 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్యాసింజర్ రైళ్లకు, లైసెన్స్ ఇవ్వటం జరిగిందన్నారు.

ఘనంగా కిట్స్ యువ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో కిట్స్ యువ వేడుకలు వైభంగా ప్రారంభం అయ్యాయి. క్రీడా, సాంస్కృతిక, సాంకేతిక అంశాల్లో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రారంభ వేడుకలకు ఏఎస్‌పి కె. సుప్రజ, భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. క్రీడా వేడుకల్లో కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ పి.బాబు, ఏఎస్‌పి సుప్రజ, భాష్యం రామకృష్ణ కిట్స్ క్రీడా పతాకాలను ఎగురవేశారు. కళాశాల ఎన్‌సిసి కేడెట్‌లు, క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభ సభలో భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తి అయిన తర్వాత గ్రూప్స్ రాసి తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని, సమాజానికీ సేవ చేయాలని అన్నారు. సుప్రజ మాట్లాడుతూ తన విద్యార్థి జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యం, పోటీతత్వం ఉన్నప్పుడే మరింత రాణించగలరని అన్నారు. తమ విద్యార్థులు రూపొందిస్తున్న ఆవిష్కరణలకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, కళలు, సాంస్కృతిక, క్రీడా అంశాల్లోనూ అభిరుచి కలిగి ఉండాలని సూచించారు.



వేడుకలను ప్రారంభిస్తున్న ఏఎస్‌పి సుప్రజ

జిఎంసి స్పందనకు 47 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శుల పై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు.కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈ.ఆర్.పి., వాట్స్ అప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పై అధికారులతో, సంబందిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 19, ప్రజారోగ్య విభాగం 3, రెవెన్యూ విభాగం 10, ఉపాసెల్ విభాగం 1, అకౌంట్స్ విభాగం 4, పరిపాలన విభాగం 1 ఫిర్యాదు మొత్తం 47 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిఎంసిలో ప్రజారోగ్య విభాగంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తూ మరణించిన జె.చెల్లప్ప, పి.శివపార్వతిలు, ఇంజినీరింగ్ విభాగంలో సెక్యూరిటిగార్డ్‌గా పనిచేస్తూ మరణించిన జి.నారాయణ కుటుంబ సభ్యులకు కమిషనర్ రూ.2 లక్షల చెక్కును అందచేశారు.


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

నిరసనపై నిర్భంధం

చలో అసెంబ్లీకి వెళుతున్న నాయకుల అక్రమ అరెస్టులు

ప్రజాశక్తి-తాడేపల్లి

జిఒ 1 రద్దు చేయాలని చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం వామపక్షాల నాయకులను తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయక కార్యదర్శి కంచర్ల కాశయ్య వారి ఇళ్ల వద్ద అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గొంతు నులిమేసే చర్యలకు పాల్పడటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేసే ప్రతిఒక్కరికీ ఉందని చెప్పారు. దుర్మార్గమైన జిఒ 1ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి





రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో నెంబర్ ఒకటి రద్దు పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమానికి వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు తెలియజేశారు. అందులో భాగంగా మంగళగిరిలో సిపిఎం, సిపిఐ నాయకులను ఆదివారం ముందస్తు చర్యలో భాగంగా పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ తరలించారు. 41 నోటీస్ ఇచ్చి పంపించకుండా స్టేషన్ లోనే ఉంచడం అన్యాయమని నాయకులు ప్రశ్నించారు. వారిని సోమవారం కూడా పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. అరెస్టు కాబడిన వారిలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వరరావు, టిడిపి నాయకులు దామర్ల రాజు, తోటా పార్థసారథి, షేక్ రియాజ్, షేక్ అబ్దుల్ మజీద్ ఉన్నారు.



తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో అరెస్టు అయిన వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ :జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలు నశించాలని సిపిఐ రాష్ట్ర సమితి, అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల పిలుపుమేరకు పల్నాడు జిల్లా వినుకొండలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉదయాన బయలుదేరిన సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, నూజెండ్ల మండల కార్యదర్శి ఏ పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శశి కుమార్ తదితరులను వినుకొండ అర్బన్ సీఐ, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక బాబు, టౌన్ ఎస్ఐ చెన్నకేశవరావు సిబ్బందితో వచ్చి అదుపులోకి తీసుకొని పక్కనే ఉన్న సిపిఐ ఆఫీసులో హౌస్ అరెస్టు చేసినట్లుగా చూపి సీఐ, ఎస్ఐ, పోలీసులు మధ్యాహ్నం రెండు గంటల వరకు కాపలా ఉన్నారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

వినుకొండలో



పిటీషనరు సంతృప్తి చెందే విధంగా చర్యలు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి - స్పందనకు 136 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు


స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

స్పందన పిటీషన్లు హేతుబద్ధంగా పరిష్కరించడమే కాకుండా, పిటిషనర్ సంతప్తి స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామి రెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 136 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ మోహనరావు, డీఆర్డీఏ, డ్వామా, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, వెంకటనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూమిని అక్రమంగా లాక్కున్నారు



తాను చని పోయినట్లు తప్పుడు ధ్రుపత్రాలు సృష్టించి, తన భూమిని అక్రమంగా లాక్కు న్నారని కావూరి అక్కమ్మ ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంతంలోని తాడి కొండ మండలం, పెదపరిమికి చెందిన 1.6 ఎకరాలు తన తల్లి ద్వారా సక్రమించిందని, అయితే గత కొంత కాలంగా తాను చేబ్రోలు ఉంటున్నారన్నారు. అయితే తన మేనకోడలు నూతక్కి రాజేశ్వరి తన కుమార్తె నూతక్కి లూర్దురాణి పేరుతో పొలం రాయించుకొని, పాస్‌పుస్తకం కూడా తీసుకున్నారన్నారు. తనకు జరిగిన అన్యాయంపై అధికారుల్ని కలిసినా న్యాయం జరగలేదన్నారు. తన పొలం తనకు ఇప్పించాలని, తనకు న్యాయం చేయాలని కోరారు.

విఒఎల సమస్యలు పరిష్కరించాలి



విఒఎల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ వెలుగు యాని మేటర్స్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ తదితరులు స్పందనలో అర్జీ అందజేశారు. విఒఎలకు మూడు సంవత్స రాల కాలపరిమితి రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఒఎల మెర్జ్ అపాలని, అన్ని రకాల బకాయిలు ఆపాలని కోరారు. విఒఎలు మెర్జ్ చేయటం వల్ల ఉపాది పోతుందని, ఇది మానవ వనరులకు విఘాతం కలిగించటమే అవుతుందన్నారు. విఒఎల ఉపాధికి నష్టం వాటిల్లకుండా, విఒఎల మెర్జ్‌ను ఆపి, ఎక్కువ సంఘా లున్న విఒఎల నుండి తక్కువ సంఘాలున్న విఒఎలకు సర్దుబాటు చేయాలని, ఎటువంటి రాజకీయ జోక్యం చేయకూడదన్నారు.

ముఠా కార్మికులకు రోజువారీ కూలివ్వాలి

సివిల్ సప్లయ్ విభాగంలోని దిగుమతి ముఠా కార్మికులకు ప్రభుత్వము వెంటనే రోజువారి కూలి చెల్లించాలని యూనియన్ నాయకులు, కార్మికులు స్పందనలో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు, మేడికొండూరు, ఫిరంగిపురం, పెదకాకాని, వట్టిచెరుకూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలలో స్టాక్ పాయింట్లు నుండి చౌక దుకాణాలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు దిగుమతి చేసే ముఠా కార్మికులకు గతంలో డీలర్లు ఏరోజు కూలి ఆరోజే చెల్లించే వారని, ఇప్పుడు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అయితే మార్చి నెలకు సంబంధించి తోలిన బియ్యం తాలూకా కూలి డబ్బులు ఇంత వరకూ ఇవ్వలేదని, మళ్లీ ఏప్రిల్ నెలకు తోలకం నేటి నుండి మొదలౌతుందన్నారు. కూలీ ఇవ్వకపోతే ముఠా కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కూలి డబ్బులు ఇవ్వా లని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కోటయ్య, కొండలు, ఇర్మియా తడిబాయిన రామారావు తదితరులు లు పాల్గొన్నారు .

